అభివృద్ధికే ఓటేయండి..

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, నవంబర్ 27 : ఉప్పల్ నియోజకవర్గంలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికే ఓటేయ్యాలని నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి బండారి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని, రానున్న రోజుల్లో ఉప్పల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతిని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించిందని, రాష్ట్రంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ పలు పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. ప్రజా సమస్యలను విస్మరించి నేడు ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సారా అనిల్, కొమ్ము సురేశ్, సానెం రాజుగౌడ్, కొమ్ము రమేశ్, ఆనంద్‌రాజుగౌడ్, ఎంకిరాల నర్సింహా, ధనుంజయ్యగౌడ్, బాల్‌రాజు, మురళి, పాండు, సోమయ్య, ముత్యాలు, వెంకట్ రెడ్డి, నజీర్, సయ్యద్ అలీ, పుష్పలత, నవనీత, సత్తెమ్మ, లలితతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్‌లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు

ఉప్పల్‌లో జరిగిన గౌడ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చిలుకానగర్ బీరప్పగడ్డ వద్ద జరిగిన రామచిలుకల సంఘం సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి.. నియోజకవర్గంలో జోరుగా సాగుతున్న ప్రచారం

రామంతాపూర్, నవంబర్ 27 : ఉప్పల్ నియోజకవర్గంలో కులాల మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి రోజురోజుకు పెరుగుతున్నది. ఇప్పటికే పలు కులాలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపి.. అభ్యర్థి బండారి గెలుపుకు పూర్తి మద్దతు ప్రకటించాయి. ఎన్నికల్లో గెలిపిస్తామని తీర్మానాలు కూడా చేశారు. అలాగే.. నియోజకవర్గంలో ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. ఇందులో భాగంగా సోమవారం అభ్యర్థి బండారితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఉప్పల్ గౌడ సంక్షేమ సంఘం నిర్వహించిన సమావేశంలో బండారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం గౌడ కులానికి ఎన్నో సేవలు అందించిందని, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇవాలన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని.. అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, గౌడ సంఘం అధ్యక్షుడు బజారు హరినాథ్ గౌడ్, బూత్కల పెంటయ్యగౌడ్, మీనంపల్లి అశోక్‌గౌడ్, పండ్ల శ్రీనివాస్‌గౌడ్, మీనంపల్లి నర్సింహాగౌడ్, కందికట్ల అశోక్ గౌడ్, పంజాల జైహింద్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, రాజ్ కుమార్, బింగి భరత్ గౌడ్ పాల్గొన్నారు.

రామచిలుకల సంఘంతో సమావేశం..

చిలుకానగర్ బీరప్పగడ్డ వద్ద రామచిలుకల సంఘం సమావేశం షబ్బీర్ అక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డిని సన్మానించి..బండారికి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా బండారి పుట్టిన రోజు వేడుకలు

రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సోమవారం రామంతాపూర్ నెహ్రూనగర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టా రు. ఎమ్మెల్యేగా బండారి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో బైక్ ర్యాలీ..

అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వందలాది బైక్‌లతో రామంతాపూర్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. లక్ష్మారెడ్డికే మన ఓటు అంటూ, బీఆర్ఎస్ జిందాబాద్ నినాదాలతో ర్యాలీ కొనసాగింది.

బండారి భారీ మెజార్టీతో గెలవాలని పూజలు..

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ సోమవారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ మహంకాళి సహిత మహాకాళేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అదే విధంగా బండారి లక్ష్మారెడ్డి పుట్టినరోజును పుర్కరించుకొని రాఘవేంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్ -2 అధ్యక్షుడు వై. యాదగిరి, ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజబాబు, అశోక్‌కుమార్, యాదయ్య, పాండునాయక్, నర్సింహ, ఠాగూర్‌నాయక్, దామోదర్‌రెడ్డి , సాగర్, నవీన్, పెంటయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పలువురు యువకులు

బీఆర్ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఉప్పల్ చిలుకానగర్ డివిజన్ జయశంకర్‌కాలనీలో పిట్టల నరేశ్ ముదిరాజ్, మాసశేఖర్‌ల ఆధ్వర్యంలో 500 మంది యువకులు రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి గులాబీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం తాము కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా రాగిడి మాట్లాడుతూ.. ఉప్పల్ ప్రజలు బీఆర్ఎస్‌వైపే ఉన్నారని బండారి గెలుపు ఖాయమన్నారు.

కాప్రా డివిజన్‌లో..

కాప్రా, నవంబర్ 27: కాప్రాడివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగింది. డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్, సాయిరాంనగర్, ఎల్లారెడ్డిగూడ, వంపుగూడ, నేతాజీనగర్, తదితర ప్రాంతాల్లో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళానేతలు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్భంగా మహిళలకు బొట్టుపెట్టి లక్ష్మారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మల్లాపూర్ డివిజన్‌లో..

మల్లాపూర్, నవంబర్ 27 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ గోకుల్‌నగర్, దత్తాత్రేయనగర్, బ్యాంక్ కాలనీ, మల్లికార్జుననగర్, శక్తి సాయినగర్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు.

మీర్‌పేట్ డివిజన్‌లో..

ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్‌పేట్ డివిజన్ ఇంద్రానగర్ ఫేజ్-2లో కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలు నాయకులతో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభి వృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటువేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, కాలనీ నాయకులు సతీష్‌రెడ్డి, సదానందం, రాజిరెడ్డి, అలీమొద్దీన్, ఖాళీ, సలీమొద్దీన్, జనార్దన్, జగన్, కుమార్, హరిప్రసాద్, జకీర్, శోభ, లక్ష్మి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో..

చర్లపల్లి, నవంబర్ 27 : ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని హాన్స్ ఎన్‌క్లేవ్, పల్లే ప్యారడైజ్, మార్కండేయనగర్, పరిమిళనగర్, తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలతో కలిసి కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

● షాద్‌నగర్ సభలో..

సోమవారం షాద్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రచార సభలో సీఎం కేసీఆర్‌తో ముచ్చటిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
– రామంతాపూర్, నవంబర్ 27

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం ఆయనను సన్మానిస్తున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా బండారి జన్మదిన వేడుకలు

కాప్రా, నవంబర్ 27: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వంపుగూడ, సాయిబాబానగర్ కాలనీల్లో జరిగిన వేడుకల్లో కేక్‌కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ సందడి చేశారు. జై బీఎల్ఆర్, జై కేసీఆర్, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బీఎల్ఆర్‌ను కలిసేందుకు సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ కార్యాలయానికి తరలివచ్చారు. పలువురు బీఎల్ఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బీఎల్ఆర్ జన్మదినంను పురస్కరించుకొని వంపుగూడలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ఉప్పల్ చిలుకానగర్ జయశంకర్ కాలనీ వాసులు

చర్లపల్లి డివిజన్, కుషాయిగూడ పారిశ్రామికవాడ అన్నపూర్ణ ఎస్టేట్‌లో అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పడిపూజలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నేతలు రామారావు, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, గురుస్వాములు ఉప్పలపాటి రఘు, శ్రీనివాస్‌రావు, పి.శ్రీనివాస్‌రావు, స్వాములు